విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 04, ఏప్రిల్ 2023

యువగళం పాదయాత్రను విజయవంతం చేయండి

విశాలాంధ్రబ్యూరో అనంతపురం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్ర మంగళవారం ఉదయం అనంతపురం పార్లమెంటు నియోజకవర్గంలోకి ప్రవేశిస్తుందని అపార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు తెలిపారు. ఈమేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సుమారు పదిరోజుల పాటు ఈ పార్లమెంటు పరిధిలో యాత్ర కొనసాగుతుందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల ప్రతినిధులతో పాటు అన్ని వర్గాల ప్రజలు యువనాయకుడు లోకేష్ బాబు వెంట నడవాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రవేశించినప్పటి నుంచి యువగళం మహెూద్యమంగా మారి వైసీపీ నాయకుల వెన్నులో చలి పట్టిస్తోందన్నారు.

మెగా డీఎస్సీ తక్షణమే విడుదల చేయాలి

విశాలాంధ్ర అనంతపురం అర్బన్: రాష్ట్రంలో మెగా డీఎస్సీ తక్షణమే విడుదల చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ డిమాండ్ చేశారు.ఈమేరకు సోమవారం స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు .ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఆనంద్ కుమార్ ,సంతోష్ కుమార్ మాట్లాడుతూ గత 4 సంవత్సరాల నుండి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల కాకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది బిఈడి, టిటిసి చదివిన నిరుద్యోగ యువకులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా ఒక్క డీఎస్సీ ప్రకటన సైతం రాకపోగా వయోపరిమితి మించిపోయి నిరుద్యోగుల జనాభా విపరీతంగా పెరిగిపోతోందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఖాళీలపై స్పష్టత ఇవ్వకుండా గా నిరుద్యోగులను మోసం చేస్తోందన్నారు. ఏపి ప్రభుత్వ పాఠశాలకు నాడు నేడు పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలంటే పాఠశాలలు ముస్తాబు చేయడమే కాకుండా అవసరమైన ఉపాధ్యాయ, పిఈటి పోస్టులు విడుదల చేయాలన్నారు. ఎపిలో వంద శాతం అక్షరాస్యత సాధించాలనే లక్ష్యం నెరవేరాలంటే ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, పిఈటి పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ, పిఈటి పోస్ట్ లు పెంచాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు.మోహన్ కృష్ణ, ధనుంజయ నగర నాయకులు శ్రీకాంత్, లిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ఒక్కో ఇంటికి రూ.5 లక్షలు ఇవ్వాల్సిందే

విశాలాంధ్ర- శింగనమల: రాష్ట్రంలో జగనన్న ఇళ్ల పథకం పేరుతో పట్టణాలలో సెంటు స్థలం గ్రామాలలో ఒకటిన్నర సెంటు స్థలం మాత్రమే ఇచ్చి పక్కా ఇల్లు నిర్మించి పేదలకు అందజేస్తామని చెప్పి ఇళ్ల స్థలాలను మాత్రమే మంజూరు చేసి ఒక్కో ఇంటికి ఒక లక్ష 80 వేల రూపాయలు మాత్రమే ఇస్తామని చెప్పి ప్రజలను మభ్యపెడుతూ వస్తున్నదని ఒక్కో ఇంటికి ఐదు లక్షలు మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి వ్యవసాయ కార్మిక సంఘంజిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డి.పెద్దయ్య సీపీఐ శింగనమల మండల కార్యదర్శి తరిమెల రామాంజనేయులు ఆధ్వర్యంలో శింగనమల సచివాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించి అనంతరం వీఆర్వో తాతయ్యకు వినతిపత్రం సమర్పించారు. సిపిఐ నాయకులు స్వర నాగప్ప ఓబిరెడ్డి రవిశంకర్ లక్ష్మీ రంగయ్య దైవత్వం ఓబులేసు నాగరాజు ముని ఓబుళపతి తదితరులు పాల్గొన్నారు

ప్రొఫెసర్‌కు హ్యూమన్ డెవలప్‌మెంట్ అవార్డు

విశాలాంధ్ర- బుక్కరాయసముద్రం : మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగములో ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డాక్టర్ ఆర్ నిత్యా కు జాతీయ స్థాయీ అవార్డు లభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీ. యువరాజ్ అన్నారు. చెన్నై లో జరిగిన అవార్డు కార్యక్రమం లో వణక్కం - హ్యూమన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారు బెస్ట్ ఫాకల్టీ అవార్డు ను ప్రదానం చేశారు అని తెలిపారు. కంప్యూటర్ సైన్స్ రంగం లో చేసిన పరిశోధన , అభివృద్ధి ని గుర్తించి ఈ జాతీయ స్థాయి అవార్డు ను అందజేసి నట్లు ఆయన అన్నారు. కళాశాల కరెస్పాండంట్ విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ యువరాజ్ అభినందించారు.

బస్సు సౌకర్యం కల్పించండి

విశాలాంధ్ర-విడపనకల్లు : గడేకల్ హైస్కూల్ నుండి పదో తరగతి పరీక్షలు గ్రామాలు గడేకల్లు డొనెకల్లు కడదరబెంచి పెంచులపాడు ఎన్ తిమ్మాపురం గుమ్మనూరు కాజీపురం ఆరు కొట్టాలా గ్రామాల పదవతరగతి విద్యార్థులకు బస్సును ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అనుబంధ సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై రాస్తారోకో చెన్నరాయుడు ఎఐటియుసి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎంబి చిన్న రాయుడు తెలిపారు.

మెకానికల్ ఇంజనీరింగ్ కీలక పాత్ర

విశాలాంధ్ర-బుక్కరాయసముద్రం: దేశ ఉత్పాదక శక్తిలో మెకానికల్ ఇంజనీరింగ్ కీలక పాత్ర పోషిస్తుందని ఎన్ఐటి వరంగల్ ప్రొఫెసర్ వి. సురేష్ బాబు పేర్కొన్నారు. సోమవారం జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ విభాగం లో యాంత్రిక స్థితి పనితీరు లోప నిర్వహణ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక యంత్రాలను ఎలా పరీక్షించాలని తెలిపారు. పవర్ ప్రజెంటేషన్ గురించి వివరించి, విద్యార్థులకు సాంకేతిక విద్యలో ఉన్నత ప్రమాణాలు మరియు పరిశోధన అంశాలు, ఉద్యోగ అవకాశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ విభాగాధిపతి డా. కళ్యాణి రాధ , సమన్వయ కర్త డా. బి. ఓం ప్రకాష్ , భోధన సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

నిత్య విద్యార్థులే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరు

విశాలాంధ్ర- బుక్కరాయసముద్రం : సాఫ్ట్వేర్ దిగ్గజాలైన నిత్య విద్యార్థులుగా ఉండడంతోనే విజయ శిఖరాలను అధిరోహించగలరని ఎస్కేయూ రెక్టర్ మల్లికార్జున్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఎస్కే లో ఇంజనీరింగ్ కళాశాలలో సాంకేతిక జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రెక్టర్ మాట్లాడుతూ.. ఆధునిక సాంకేతిక నైపుణ్య ప్రమాణాలను ప్రతి విద్యార్థి పరిశోధనాత్మకంగా అధ్యయనం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆర్ రామచంద్ర, కన్వీనర్ పిఆర్ రాజ్ కుమార్, కోఆర్డినేటర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

కారు ద్విచక్ర వాహనం ఢీ...విద్యార్థి మృతి

విశాలాంధ్ర-విడపనకల్లు: సమీపంలో 42 వ జాతీయ రహదారిపై సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.హావలిగి గ్రామానికి చెందిన 10వ తరగతి సప్లిమెంటరీ విద్యార్తులు వంశీ, మల్లికార్జున విడపనకల్లు మోడల్ స్కూల్ వద్ద ఉన్న పదవ తరగతి పరీక్ష కేంద్రం వద్దకు వెళుతూ ఉండగా బళ్లారి వైపు నుండి వస్తున్న కారు బైక్ ను ఢీకొనడంతో ప్రమాదం చోటు చేసుకుంది. మీ ప్రమాదంలో మల్లికార్జున కాలు విరిగిపోగా, వంశీకి తలకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డ ఇద్దరిని హుటాహుటిన ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అందులో వంశీ పరిస్థితి విషమంగా ఉండడంతో అనంతపురం. బెంగుళూరు ఆసుపత్రికి తరలించి అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందారు. కె.మల్లికార్జున తిరుపతి ఆసుపత్రికి మెరుగైన చికిత్స కోసం తరలించారు. పదవ తరగతి విద్యార్థులు కావడంతో వెంటనే ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్న గుంతకల్లు ఆర్డీవో రవీంద్ర విద్యార్థులను పరిస్థితి ని జిల్లా కలెక్టర్ పూర్తి సమాచారాన్ని అందించారు. అయితే తీవ్ర గాయాల పాలైన ఇద్దరు విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలు మాత్రమే రాయాల్సి ఉండడం వారికి సోమవారం పరీక్ష లేకపోవడంతో వీరు పరీక్ష కేంద్రం వద్దకు ఎందుకు వెళు న్నారు అన్న విషయంపై అధికారులు ఆరాతీస్తున్నారు.

సీపీఐ జిల్లా సమితి సభ్యుడుగా ఎన్నిక

విశాలాంధ్ర-గుంతకల్లు : అనంతపురం జిల్లా సమితి సమావేశంలో గుంతకల్లు సిపిఐ పార్టీ మండల కార్యదర్శిగా పనిచేస్తున్న పి. రాము రాయల్ ను జిల్లా సమితి సభ్యుడుగా ఎన్నుకున్నందుకు సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ కి, జిల్లా కార్యదర్శి జాఫర్ కి, జిల్లా కార్యవర్గ సభ్యులు బి.గోవింద్ అన్నగారికి, నియోజకవర్గ కార్యదర్శి ఎం వీరభద్రస్వామి,సీపీఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్ కి ధన్యవాదాలు తెలియజేశారు.నాపై నమ్మకంతో కమ్యూనిస్టు పార్టీ బాధ్యతలు మరిన్ని బాధ్యతలు ఇచ్చినందుకు పార్టీ యొక్క సిద్ధాంతాలను క్రమశిక్షణతో గ్రామీణ ప్రాంతాలలో సిపిఐ బలోపేతానికి కృషి చేస్తానని పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు..

ప్రశాంతంగా 'పది' తెలుగు పరీక్ష

జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

విశాలాంధ్రబ్యూరో అనంతపురము: నేడు ఉదయం పదవ తరగతి తెలుగు పరీక్ష ప్రశాంతంగా నిర్వహించుకోగలిగామని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎటువంటి మాల్ ప్రాక్టీసు ఘటనలు చోటు చేసుకోలేదన్నారు. సోమవారం ఉదయం పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి స్థానిక రాజేంద్ర మునిసిపల్ హై స్కూల్ లో పరీక్ష నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పది పరీక్షల కోసం 2094 మంది ఇన్విజిలేటర్లు, 7 ఫ్లయింగ్ స్క్వాడ్ లను నియమించామన్నారు. తల్లిదండ్రులు జంబ్లింగ్ విధానాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి పరీక్షకు సరైన సమయంలో విద్యార్థులను పరీక్ష కేంద్రానికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్, డీఈవో సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

పరీక్షల్లో అక్రమాలకు పాల్పడితే చర్యలు

అనంతపురంలోని భాష్యం పాఠశాల పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీపక్కీరప్పజిల్లాలో సోమవారం నుండీ ప్రారంభమైన 10 వ తరగతి పరీక్షలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు జిల్లా వ్యాప్తంగా ఉన్న పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలుఉంది... జిరాక్స్ సెంటర్లు మూసివేసి పరీక్షా కేంద్రాలకు ఎలాంటి స్మార్ట్ వాచ్, మొబైల్ ఫోన్స్, ఐపాడ్ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేకుండా పకడ్బంధీగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్, తదితర అక్రమాలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప హెచ్చరించారు

అధికారుల నిర్లక్ష్యంతోనే అవినీతి

విశాలాంధ్ర కళ్యాణదుర్గం టౌన్: ప్రభుత్వం అందించే ఉచిత విద్యుత్ మోటర్లు అవినీతి విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ పేర్కొన్నారు. ఉచిత విద్యుత్ మోటార్లు గల్లంతు విషయమై అధికార పార్టీ నాయకుల కనుసన్నుల్లో జరిగిందని అవినీతి విషయమై నిజా నిజాలు తెలుసుకొనేందుకు వెళ్లిన ప్రతిపక్ష నాయకులు పై కేసులు బనాయించడం ఎంతవరకు సమంజసమని వారు పేర్కొన్నారు. సోమవారం దళిత గిరిజన కమ్యూనిస్టు నాయకులతో కలిసి ఆర్డీవో కు వినతి పత్రం అందజేసి వారు మాట్లాడుతూ రైతులకు సుమారు 6000 ఉచిత మోటార్ల పంపిణీ చేస్తే 4000 మోటా ర్లకు పైబడి అవినీతి అక్రమాలు జరిగాయని అవినీతి పై ప్రశ్నించేందుకు వెళ్లిన ప్రతిపక్ష నాయకులపై అధికార పార్టీ నాయకుల అండదండలతో పోలీసులు కుమ్మక్కై ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. దీనికి కారణం ముఖ్యంగా విద్యుత్ అధికారులే అధికార పార్టీ నాయకులకు కొమ్ము కాస్తున్నారని విద్యుత్ ఉన్నతాధికారులు చొరవ తీసుకొని న్యాయం చేయకపోతే ప్రతిపక్ష పార్టీలు కమ్యూనిస్టు పార్టీలు కలిసి ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. సిపిఐ పట్టణ కార్యదర్శి ఓంకార్ యాదవ్ ధనుంజయ నాయక్ ఆర్కే రాజు తిప్పా నాయక్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

ఏపీని అప్పుల రాష్ట్రంగా మార్చారు

విశాలాంధ్ర-గుంతకల్లు : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున రాష్ట్రంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ బి.గోవిందు, సిపిఐ నియోజవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి అన్నారు. సోమవారం సిపిఐ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ గోపీనాథ్ అధ్యక్షతన వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ముఖ్యంగా భారతదేశాన్ని తిరోగమనం వైపు తీసుకుపోతున్న బిజెపి కేంద్ర ప్రభుత్వం కు వ్యతిరేకంగా రాష్ట్రంలో ఉన్న జగన్ ప్రభుత్వం ఏమాత్రం అభివృద్ధి లేని అప్పుల రాష్ట్రంగా తయారుచేసిన జగన్ ప్రభుత్వం కు వ్యతిరేకంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోడీ హటావో దేశ్ కి బచావో, జగన్ కి హటావో -ఏపీ కి బచావో ఈ నినాదాలతో ఏప్రిల్ 14 నుండి 30వరకు పాదయాత్రలో జరుగుతాయని అదేవిధంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం అయితే కృష్ణానది, గోదావరి అనుసంధానం జరుగు తుంది. ఉత్తరాంధ్ర జిల్లా లకు గోదావరి జలాలనుమళ్ళించాల్సి వస్తుందని పోలవరం ప్రాజెక్టుల్ని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి దీన్ని 156 అడుగులు ఎత్తులో నిర్మించి, అదేవిధంగా 196 టిఎంసీలు నిలవ ఉంచేవిధంగా ఈ పనులు ప్రారంభించినారని అన్నారు. కానీ జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 156 అడుగుల ఎత్తును 135 అడుగులకు తగ్గించారని 196 టీఎంసీలు నీటి నిలువను 92 టీఎంసీలు ఉండేవిధంగా పనులు చేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ రూరల్ కార్యదర్శి, రాము రాయల్,సీపీఐ మండల కార్యదర్శి ఎస్ ఎం డి గౌస్ ,సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి రామాంజనేయులు, ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తలారి సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే.దేవేంద్ర, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ మురళి ,పుల్లయ్య ,షబ్బీర్ ,మల్లయ్య, వినోద్ , గద్దం భాష, గురు స్వామి, చితాంబరం, శంకరప్ప ,కొండయ్య, వంశీకృష్ణ,సన్నన్న తదితరులు పాల్గొన్నారు.

ఆరాధన కరపత్రం విడుదల

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : స్థానిక హెచ్ఎల్సీ కాలనీలోవలి ఆశ్రమం నందు స్వామి సమర్థ అక్కల్కోట్ మహారాజు 145వ ఆరాధన మహెూత్సవ ఆహ్వాన పత్రికను కార్యవర్గ సభ్యులు సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఏప్రిల్ 18వ తేదీన ఆశ్రమంలో విశేష పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం నగర సంకీర్తన గణపతి పూజ రుద్రాభిషేకం, సత్య దత్త వ్రతం, అనంతరం స్వామివారి చిత్రపటం సాయంత్రం పవరోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలన్నారు కార్యక్రమంలో .కార్యవర్గ సభ్యులు జయచంద్ర రెడ్డి రాంభూపాల్ రెడ్డి నాగ ప్రసాద్ వెంకట్ నారాయణ మోహన్ రాజు శివమ్మ నాగరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు దేశ వ్యాప్త నిరసన

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: ఢిల్లీలో అడ్వకేట్‌ను రోడ్డుపై దుండగులు హత్య చేసిన ఘటనకు నిరసనగా దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా సోమవారం పట్టణంలో లాయర్లు నిరసన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ న్యాయవాదులకు రక్షణ లేకుండా పోయిందని అందుచేతనే సమన్వయ కమిటీ బెయిల్ కు అందరు దూరంగా ఉండాలని అంతేకాకుండా విచారణ నిలిపివేయాలని , ఇలాంటివి పునరావృతం కాకుండా ఉండాలంటే న్యాయవాదు ఏకతాటిపై పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదు దేవేంద్ర వెంకటేశులు కరణం తిప్పేస్వామి పట్టాభి తిమ్మగనిపల్లి రామాంజనేయులు ముత్యాలు బోయలపల్లి రామాంజనేయులు కృష్ణమూర్తి పాల్గొన్నారు.

యువగళంలో కదం కలిపిన రుద్రమ నాయుడు

విశాలాంధ్ర-యాడికి: నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్రలో సోమవారం టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు కదం కలిపారు. ఈ సందర్భంగా రుద్రమ నాయుడు మాట్లాడుతూ అనంతపురం సమీపంలో యువగలం పాదయాత్రలో నారా లోకేష్ తో కలిసి కొంత దూరం కలిసి నడిచినట్లు టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు తెలిపారు. యువ గళం పాదయాత్ర అనంతపురం జిల్లాలో విజయవంతంగా కొనసాగుతోందని, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొని పాదయాత్ర ను విజయవంతం చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల విజయం తర్వాత తెలుగుదేశం కార్యకర్తలలో నూతన ఉత్సాహం వచ్చిందని అన్నారు. రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయం తథ్యమని ఈ సందర్భంగా రుద్రమ నాయుడు తెలిపారు. ఈనెల 10వ తేదీ నుండి తాడిపత్రి నియోజకవర్గం లో పాదయాత్ర మొదలవుతుందని యాడికి మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

ఘనంగా బొంబాయి రమేష్ నాయుడు జన్మదినం

విశాలాంధ్ర- యాడికి , వైసిపి మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు .మండల కేంద్రంలోని బొంబాయి రమేష్ నాయుడు నివాసం వద్ద ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ఎంపీపీ బొంబాయి ఉమాదేవి ,వైసిపి నాయకులు, కార్యకర్తలు , అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని బొంబాయి రమేష్ నాయుడు కు పూల మాల శాలువాలతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాస చంద్రమోహన్, పంచాయతీ కార్యదర్శి ఎర్రిస్వామి, దేవాలయ కార్యదర్శి గురుప్రసాద్, ఆలయ ధర్మకర్త బొంబాయి రామిరెడ్డి, ఉప్పలపాడు బాలగంగయ్య,ఎంపీటీసీ సభ్యులు బొంబాయి బ్రదర్ వెంకటనాయుడు, అవుకు నాగరాజు, గొడ్డుమర్రి రామమోహన్,కోటి వెంకటరాముడు, వార్డుమెంబెర్స్ బాలపెద్దయ్య, శ్రీధర్, వెంకటనాయుడు, పరమేశ్వరరెడ్డి, స్టోర్ డీలర్లు, ప్రధాన కార్యదర్శి కోట చౌదరి, తదితరులు పాల్గొన్నారు .

అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

విశాలాంధ్ర-బ్రహ్మసముద్రం: కళ్యాణదుర్గం మండలం ముదిగల్లు గ్రామంలో అనుమానాస్పద స్థితిలో కోళ్లురప్ప 38 మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. ఘటనా స్థలాన్ని పరిశీలించిన డి.ఎస్.పి శ్రీనివాసులు గ్రామస్తులు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించేవాడని సోమవారం ఉదయం వ్యవసాయ పొలంలోకి వెళ్లి వస్తానని ఇంటి నుంచి వెళ్లాడని అయితే అటుగా వస్తున్న బాటకులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా మృతుని భార్య బంధువులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. మృతునికి భార్య ఒక కొడుకు కూతురు కలరు. ఘరానా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని విచారణ చేపడతామని డిఎస్పి పేర్కొన్నారు.

మొదటి రోజు ప్రశాంతంగా పరీక్ష పూర్తి

విశాలాంధ్ర విడపనకల్లు మండల కేంద్రంలోని సోమవారం ఉదయం పదవ తరగతి తెలుగు పరీక్ష ప్రశాంతంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని. విడవనకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 211 మోడల్ స్కూల్. 293 కెజిబివి పాఠశాలలో 107 మంది మూడు పరీక్షల కేంద్రంలోని మొత్తం విద్యార్థులు 618 పరీక్షలకు హాజరు కావడం జరిగింది. ఎలాంటి అవాం చనీయ ఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు

పరీక్ష కేంద్రాలు తనిఖీ

విశాలాంధ్ర, బెలుగుప్ప: మండలంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు శ్రీనివాస్ విద్యానికేతన్ లో మొదలైన పదో తరగతి పరీక్షలు మొదటి పరీక్ష రోజు పరీక్ష కేంద్రాలను డి వై ఈ ఓ (డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్) పద్మాప్రియ మండల విద్యాధికారి మల్లారెడ్డి మరియు తాహసిల్దార్ ఈశ్వరయ్య శెట్టి తనిఖీ చేశారు అనంతరము ఎంఈఓ మల్లారెడ్డి మాట్లాడుతూ మండల లోని రెండు పరీక్ష కేంద్రాలలో 460 మంది పరీక్షలకు హాజరు కావలసి ఉండగా451 మంది హాజరయ్యారు అని తొమ్మిది మంది పరీక్షలు హాజరు కాలేదని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 254 మంది గాను 251 మంది హాజరైనట్లు ముగ్గురు పరీక్షలకు హాజరు కాలేదని అలాగే శ్రీనివాస విద్యానికేతన్ లో 206 మంది హాజరు కావలసి ఉండగా రెండువందల విద్యార్థులు మాత్రం హాజరయ్యారని మొత్తంగా 9 మంది పరీక్షలకు హాజరు కాలేదని ,పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని అలాగే యశ్వంత్ అనే విద్యార్థి యాక్సిడెంట్ లో చెయ్యి ఫ్యాక్చర్ అవడంతో ఎగ్జామ్ వ్రాయడానికి పర్మిషన్ ద్వారా వేరే విద్యార్థి చే పరీక్షలకు అనుమతి ఇవ్వడం జరిగిందని ఎంఈఓ మల్లారెడ్డి తెలిపారు పరీక్షల కేంద్రాల వద్ద ఎస్సై రామకృష్ణయ్య ఏఎస్ఐ రాందాస్ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు

స్పందనకు 283 వినతులు

విశాలాంధ్రబ్యూరో-అనంతపురము: సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి నిర్వహించిన స్పందన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు 283 అర్జీలు సమర్పించారు. అర్జీలను నిర్దిష్ట సమయంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల కారణంగా గత వారానికి ముందు దాదాపు నెలరోజుల పాటూ స్పందన కార్యక్రమం నిర్వహించలేకపోయినప్పటికీ అర్జీలు పెండింగ్ లో ఉండటం ఆందోళనకరమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నేరుగా పర్యవేక్షించే కార్యక్రమంలో నిర్లక్ష్యానికి తావు లేదన్నారు. అర్జీ దారుడితో ఫోటో తప్పనిసరి అన్నారు. అర్జీదారుడితో మాట్లాడి సంతృప్తకర పరిష్కారాలు చూపాలన్నారు. ఒకసారి స్పందనలో అర్జీ ఇస్తే సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకం ప్రజలకు కలిగించాలని, సాధ్యమైనంత వరకూ ఒకసారి అర్జీ ఇచ్చిన వ్యక్తిని మరోసారి అదే సమస్యపై జిల్లా కలెక్టరేట్ కు రావాల్సిన అవసరం లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో గాయత్రీ దేవి, జెడ్పీ సీఈవో భాస్కర్ రెడ్డి, ఆన్సెట్ సీఈవో కేశవనాయుడు, ఆర్డీవో మధుసూదన్ మరియు ఇతర జిల్లా ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 04, ఏప్రిల్ 2023

పేద పిల్లల పట్ల బాధ్యతగా మెలగాలి

విశాలాంధ్ర లేపాక్షి: ప్రభుత్వం ప్రస్తుతం ఎన్నో పథకాలను పేద పిల్లల పట్ల ప్రత్యేకంగా ఏర్పాటు చేసిందని ఆ పథకాలు పేద బిడ్డలకు పూర్తిస్థాయిలో అందే విధంగా అటు అధికారులు గానీ ఇటు సిబ్బంది గానీ బాధ్యతగా పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి సూచించారు. సోమవారం ఉదయం లేపాక్షి లోని కస్తూరిబా గాంధీ విద్యాలయం తో పాటు ప్రాథమిక పాఠశాల. బియ్యం దుకాణం. అంగన్వాడి కేంద్రాలను జిల్లా అధికారులతో పాటు ఆయన తనిఖీ చేశారు. అనంతరం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈ విద్యాలయంలో కోడిగుడ్లను పిల్లలకి ఇవ్వకుండా పాఠశాల కమిటీ చైర్మన్ తో పాటు ఏఎన్ఎం విక్రయిస్తున్నారని ఫిర్యాదు రావడంతో తనిఖీ చేశామన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలు అందిస్తున్నారా కోడిగుడ్లు చిక్కి, అరటి పళ్ళు బాగున్నాయని విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా స్టోర్ రూమ్ లోకి వెళ్లి వంట సరుకులు పరిశీలించారు. ఈ పాఠశాలలో అన్ని సక్రమంగా అందుతున్నాయని ఎటువంటి అవకతోకలు జరగడం లేదని గుర్తించారు. ఇదేవిధంగా నాణ్యమైన భోజనం పిల్లలకి అందిస్తున్నందుకు ప్రిన్సిపల్ నీలిమాను ఆయన అభినందించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం కు సంబంధించిన సరుకులు. బియ్యం దుకాణం షాపులో సరుకులు నిలువలు. అంగన్వాడీ కేంద్రాల్లో రిజిస్టర్ పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ తనిఖీలో ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ లక్ష్మీకుమారి, సిడిపిఓ రెడ్డి రవణమ్మ, తాసిల్దార్ బాబు, ఎంఈఓ నాగరాజు, తదితరులు ఉన్నారు.

సంక్షోభంలో చేనేత రంగం

విశాలాంధ్ర ధర్మవరం టౌన్: నేడు రాష్ట్రంలో చేనేత పరిశ్రమ సంక్షోభానికి గురైందని, ఈ పరిశ్రమను నమ్ముకున్న చేనేత కార్మికులకు ఆకలి చావులు ఆత్మహత్యలు తప్పడం లేదని, ఇలాంటివి జరగడం చాలా దురదృష్టకరమని, ఇకనైనా చేనేత పరిశ్రమపై అవగాహన గల నాయకుని ఎన్నుకోవాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం చేనేత దీక్ష చేపట్టిన కార్యక్రమానికి వారు వెళ్లి దీక్ష దారులకు పూలమాలవేసి తమ పార్టీ తరఫున పూర్తి మద్దతు ఉంటుందని వారు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ చేనేత వ్యవస్థపై అవగాహన లేని వాళ్లను నేడు ఎమ్మెల్యేగా ఎన్నుకోవడం వల్లనే ఈ దుర్భర పరిస్థితి రావడం దారుణమన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇలాంటి తప్పు చేయకుండా జనసేన పార్టీ తప్పకుండా చేనేత కార్మికులకు ధర్మవరంకు అండగా ఉంటుందని వారు తెలిపారు. చేనేత రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాల్సిన ఎమ్మెల్యే చూసి చూడకుండా ఉన్నట్లు ఉండడం దారుణం అన్నారు. ఒక జిల్లా అధికారి అయిన కలెక్టర్ పవర్లూమ్స్ పై ఉన్న శ్రద్ధ హ్యాండ్లూమ్ పై ఎందుకు లేదని వారు ప్రశ్నించారు. ఆకలి చావులు జరిగిన ఆత్మహత్యలు జరిగిన ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని వారు దుయ్యబట్టారు. స్థానిక ఎమ్మెల్యే గుడ్ మార్నింగ్ పేరిటన చేస్తున్న పనులు ప్రజలకు తెలుసునని... త్వరలో ప్రజలు బుద్ధి చెప్పే సమయం కూడా ఆసన్నమైనదని వారు తెలిపారు. చిలకం మధుసూదన్ రెడ్డి ప్రసంగం అందరిని ఎంతగానో ఉత్తేజపరిచింది. ఈ కార్యక్రమంలో బెస్త శ్రీనివాసులు, నాయకులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాల పరిశీలన

విశాలాంధ్ర-కొత్తచెరువు: పదవ తరగతి పరీక్షలు జిల్లా పరిషత్ బాలికల బాలుర ఉన్నత పాఠశాలలో శ్రీవిద్య పాఠశాలలో సోమవారం ప్రారంభమైనాయి మొదటి రోజు తెలుగు పరీక్ష నిర్వహించారు డిప్యూటీ ఈవో రంగస్వామి ఫ్లయింగ్ స్క్వాడ్ ఏడి నాగరాజు ఈ పరీక్షా కేంద్రాలను పరిశీలించి తనిఖీలు నిర్వహించారు బాలికల ఉన్నత పాఠశాలలో 197 మంది విద్యార్థులకు గాను ఒకరు ఆబ్సెంట్ అయ్యారు బాలుర ఉన్నత పాఠశాలలో 237 మందికి గాను ముగ్గురు ఆబ్సెంట్ అయ్యారు శ్రీవిద్య స్కూల్లో 93 మందికి గాను ముగ్గురు గైర్హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటరమణా నాయక్ హెచ్ఎం సుమన చెన్న కృష్ణారెడ్డి పాల్గొన్నారు

వ్యాయామ సంఘం జిల్లా అధ్యక్షుడి ఎన్నిక

విశాలాంధ్ర లేపాక్షి: ఏపి పిఈటి అండ్ పిఈ అసోషియేషన్ జిల్లా అధ్యక్షులుగా లేపాక్షి మండలం చోళసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న శివకుమార్ ఎంపికైయ్యారు. ఈ ఎన్నికలు ఆదివారం కొత్తచెరువు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగింది. జిల్లా నలుమూలల నుండి 145 మంది వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. జిల్లా కార్యదర్శిగా వెంకటేశులు (తలమర్ల), కోశాధికారిగా రామక్రిష్ణ (తురకలాపత్నం) ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా రాష్ట్ర వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యక్షులు నాగరాజు. ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షులు మొరార్జియాదవ్, కార్యదర్శి కుమార్ రాజా వ్యవహరించారు.

ఉరివేసుకుని మహిళ ఆత్మహత్య

విశాలాంధ్ర లేపాక్షి: మండలంలోని కల్లూరు గ్రామానికి చెందిన ప్రతిమ (43) అనే మహిళ అనారోగ్యంతో బాధ పడుతు సోమవారం ఉదయం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని మృతి చెందిందని ఏఎస్ఐ ధనుంజయ తెలిపారు. మృతురాలి భర్త తెలిపిన మేరకు వివరాలు ఇలా వున్నాయి. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండేదని, వివిధ ఆసుపత్రిలలో చికిత్స చేయించామని తెలిపారు. అయితే తాను ఇంటిలేని సమయంలో ఇంటి పైకప్పుకు తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుందని మృతురాలి భర్త నరేంద్ర పేర్కొన్నారు. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు. కేసు నమోదు చేసుకుని శవంను పోస్టుమార్టం నిమిత్తం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

రజకుల సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర ధర్మవరం టౌన్: నియోజకవర్గంలోని రజకుల సమస్యలను తీర్చాలని కోరుతూ సోమవారం యువ గళం పాదయాత్ర చేస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రజక సాధికార సమితి హిందూపురం పార్లమెంటు కన్వీనర్ మాల్యవంతం నారాయణస్వామి మాట్లాడుతూ రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని, నియోజకవర్గ వారిగా కళ్యాణ మండపాలు, మండలాల వారీగా కమ్యూనిటీ హాల్స్, వచ్చే ఎన్నికల్లో ఏపీలో రజకులకు ఎమ్మెల్యే స్థానం కూడా కేటాయించాలని, వారు తెలిపారు. రజకులపై జరుగుతున్న దాడులను ప్రత్యేక చట్టం ఏర్పాటు చేసి, న్యాయం చేయాలని, అధునాతన యంత్రాలతో మోడ్రన్ ,ధోబి ఘాట్లు ఏర్పాటు చేయాలని, లాండ్రీ షాపులు, ఎలక్ట్రిక్ ఐరన్ బాక్సులకు 500 యూనిట్ల వరకు ఉచితంగా ఇవ్వాలని, 50 సంవత్సరాలు వయసు పైబడిన వారికి పెన్షన్ ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ నరసింహులు, ముత్యాలప్ప, రామకృష్ణ, సాకే సుధాకర్ ,శ్రీరాములు, మూర్తి ,రమేష్ బాబు, కృష్ణ, గణేష్, ఆ క్కులప్ప, కళ్యాణ్, శంకర ,రాజు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

విశాలాంధ్ర-కూడేరు: మండలంలో నిర్మిస్తున్న జగనన్న కాలనీలకు అన్ని మౌలిక వసతులు కల్పిస్తూ ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో. సచివాలయ లోని సచివాలయ అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ తాలూకా కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ ప్రస్తుతము జగనన్న ఇంటి నిర్మాణానికి 1,80,000 ఇస్తున్నారు అన్నారు ఇది ఏమూలకు సరిపోదు అన్నారు. వెంటనే ఐదు పెంచి లబ్దారులకు ఆదుకోవాలని వారు వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ముట్టాల శ్రీరాములు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పెరుగు సంఘం జిల్లా నాయకులు రమణ మండల నాయకులు వెంకటేశులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో అక్రమంగా ప్రవేశం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని పెనుకొండ నుండి మడకశిర వెళ్లే రహదారిలో మెడికల్ కాలేజీ నిర్మాణం ఎదురుగా సర్వే నంబర్ 668 లో ఇంటి పట్టాలు ఇచ్చి కొంత భూమి మిగిలి ఉండగా వాటిలో చిన్న చిన్న రాళ్ల గుట్టలు ఉండగా వాటిని ప్రభుత్వము రిజర్వుడ్ స్థలంలో ఉంచగా అందులో కొంతమంది వ్యక్తులు పట్టాలు ఉన్నాయని ప్రవేశం చేసి అక్కడ ఉన్న చిన్న చిన్న గుట్టలను బ్లాస్టర్ పెట్టి పేల్చి రాళ్లను అమ్ముకుంటున్న అలాగే భూమిని కూడా మాది అంటూ ఇతర ప్రజలను భయపెడుతూ దౌర్జన్యాలు చేస్తున్నారు ఇంతకు మునుపు ఒకసారి సబ్ కలెక్టర్ ఆ స్థలాన్ని పరిశీలించి ఇది రిజర్వ్ స్థలము ఎవరికి పట్టాలు ఇవ్వలేదని ఇందులో ఎవరు ప్రవేశం చేయరాదని అధికారులను ఆదేశించారు అయినా అధికారుల మాటను ఖాతర్ చేయకుండా భూమిలో బ్లాస్టింగ్ చేస్తూ రాళ్లను అమ్ముకోవడం అందరిని బెదిరించడం పనులు చేయడం వలన సోషల్ మీడియాలో ఈ వార్త వైరల్ కావడంతో సోమవారం స్థానిక తహసిల్దార్ సువర్ణ ఎస్సై రమేష్ బాబు సర్వేయర్ కోదండపాణి వీఆర్వోలు, వీఆర్ఏలు స్థలాన్ని పరిశీలించి వీటిపై తగిన చర్యలు తీసుకుంటామని సబ్ కలెక్టర్కు తమ నివేదికను తెలియజేస్తామని ఈ భూమిలో ఎవరు ప్రవేశించకూడదని వీటిపై ప్రభుత్వ భూమిగా బోర్డ్ ఏర్పాటు చేయిస్తామని తాసిల్దార్ తెలిపారు.

క్యాంపస్ డ్రైవ్‌ను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర ధర్మవరం టౌన్: పట్టణంలోని శ్రీనివాస డిగ్రీ అండ్ పీజీ కళాశాల యందు ఈనెల 5వ తేదీ ఉదయం 9 గంటలకు వి వి కేర్ కంపెనీ వారు క్యాంపస్ డ్రైవ్ ను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ మునలి రెడ్డి పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ 2019-2023 డిగ్రీ పూర్తిచేసిన వారు క్యాంపస్ డ్రైవర్ గా అటెండ్ కావచ్చునని తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

సజావుగా 'పది' పరీక్షలు

విశాలాంధ్ర-గోరంట్ల: టెన్త్ పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి, మండలంలో 1250 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా, 1233 మంది విద్యార్థులు హాజరయ్యారు, 17 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు మండల విద్యాధికారి గోపాల్ నాయక్ తెలిపారు, పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల, న్యూ మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, ఉదయ్ కిరణ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, వివేకానంద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో పది పరీక్షల కేంద్రాలను ఏర్పాటు చేశారు, మొదటిరోజు తెలుగు పేపర్ పరీక్షలు నిర్వహించగా సజావుగా జరిగాయి, పరీక్ష కేంద్రాలను డిప్యూటీఈవో రంగస్వామి, తహసిల్దార్ రంగనాయకులు, సీఐ సుబ్బరాయుడు, మండల విద్యాధికారి గోపాల్ నాయక్ తనిఖీలు నిర్వహించారు, ఏ సెంటర్లో అయినా కాపీయింగ్ కు పాల్పడితే ఇన్విజిలేటర్ల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ తో పాటు పట్టణంలోని జిరాక్స్ సెంటర్లలో ఎలాంటి విద్యార్థులకు సంబంధించిన జిరాక్సు నిర్వహించ రాదని ఎక్కడైనా జిరాక్స్ చేసినట్లయితే క్రిమినల్ కేసు నమోదు చేస్తామని ఎస్ఐ బాబు జిరాక్స్ సెంటర్ యజమానులకు నోటీసులు అందజేశారు.

విశాలాంధ్ర-కనేకల్ : కనేకల్ మండల కేంద్రంలోని సోమవారం ఉదయం పదవ తరగతి తెలుగు పరీక్ష ప్రశాంతంగా నిర్వహించారు మండల కేంద్రంలోని. కనేకల్ గవర్నమెంట్ ఉన్నత పాఠశాల మరియు మోడల్ స్కూల్. శ్రీ విద్య నికేతన్, హతహుల్ల స్కూల్,నాలుగు పరీక్షల కేంద్రంలోని మొత్తం విద్యార్థులు 893 గాను17 మంది విద్యార్థులు హాజరు కాలేదు మిగిలి876 మంది విద్యార్థులపరీక్షలకు హాజరై పరీక్ష రాయడం జరిగింది. అని మండల ఎం ఈ ఓ వెంకటేష్ బాబు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు అని తెలియజేయడం జరిగినది.

-బుక్కపట్నం: మండల కేంద్రంలో జరుగుతున్నటువంటి పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. రెండు పరీక్ష కేంద్రా లలో పరీక్షలు నిర్వహించగా 390 మంది విద్యార్థులు 385 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఐదు మంది విద్యార్థులు గైరాజరైనట్లు అధికారులు తెలిపారు. మొదటి రోజు పరీక్ష కేంద్రాలను అసిస్టెంట్ కమిషనర్ నాగరాజు, తహసిల్దార్ నటరాజ్, ఎంఈఓ గోపాల్ నాయక్ తదితరులు పరీక్షా కేంద్రాలను తనిఖీ నిర్వహించారు. వేసవి కాలం కావడంతో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు

ధర్మవరం టౌన్: పట్టణంలోని 15 పరీక్షా కేంద్రాలలో పదవ తరగతి పరీక్షలు సజావుగా నిర్వహించడం జరిగిందని ఆర్డెడి ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు సోమవారం మాట్లాడుతూ పట్టణంలోని 15 పరీక్షా కేంద్రాలలో మొత్తం విద్యార్థులు 2,539 కుగాను 12 మంది గైరహాజరైనారని, 2,527 మంది హాజరు కావడం జరిగిందని వారు తెలిపారు. పట్టణంలోని పలుచోట్ల తాను ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని అక్కడక్కడ తాగునీటి వ్యవస్థ లేకపోవడం వల్ల అప్పటికప్పుడే సమస్యను పరిష్కరించడం జరిగిందని వారు తెలిపారు. పరీక్షల నియమ నిబంధనలు అందరూ పాటించాలని వారు తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్క్వాడ్ రావడం జరిగిందని ఎక్కడా ఎటువంటి లోపాలు జరగలేదని వారు తెలిపారు.

అక్రమ మద్యం ధ్వంసం

విశాలాంధ్ర పెనుకొండ: మండల పరిధిలోని కియా పోలీస్ స్టేషన్ పరిధిలో రిపోర్ట్ అయి పట్టుబడిన అక్రమ మద్యం సోమవారం అధికారులు పెద్దమనుషుల సమక్షం లో ధ్వంసం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కియాఎస్ఐ వెంకటరమణ సెబ్ సీఐ సుబ్బారెడ్డి ఎస్సై జబిఉల్ల ఏఎస్ఐ ప్రసాద్ ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.

అసౌకర్యాల నడుమ పరీక్షలు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ మండలం నందు సోమవారం నుంచి ప్రారంభమైన ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం నిర్వహించే పదవ తరగతి ఇంటర్ పరీక్షలు ఐదు కేంద్రాలలో నిర్వహించారు కొన్ని కేంద్రాలలో పరీక్షలు అసౌకర్యాలు నడుమ నిర్వహించారు కూర్చోడానికి బల్లలు లేక కరెంటు లేక ఎండాకాలంలో ఫ్యానులు తిరగలేక విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురయ్యారు పరీక్ష కేంద్రాలలో మాస్ కాపీయింగ్ కాఫీ రైట్లులు జరుగుతున్నాయని సమాచారం అందుకొని అధికారులు జిల్లా ఉప విద్యాశాఖ అధికారి రంగస్వామి తాసిల్దార్ సువర్ణ ఎస్ఐ రమేష్ బాబు సార్వత్రిక విద్యాపీఠం జిల్లా కోఆర్డినేటర్ వచ్చి కేంద్రాలను తనిఖీ చేశారు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా పరీక్షలు నిర్వహించారు

పాదయాత్రలో పాల్గొన్న మహిళ నేత

విశాలాంధ్ర పెనుకొండ: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో సత్యసాయి జిల్లా, ధర్మవరం నియోజకవర్గం, రాప్తాడు నియోజకవర్గంలో 59 వ రోజు పాదయాత్రలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్టకార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ ఆమె ఎక్కువగా మహిళలతోనూ కలిసిన నడుస్తూ మహిళలను చైతన్య పరుస్తూ నారా లోకేష్ వెంట పాదయాత్ర చేశారు ఆమెతోపాటుగా పెనుకొండ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

మండలంలో ముగిసిన పాదయాత్ర

లోకేష్‌ను కలిసిన రైతు సంఘం నాయకులు

వీడ్కోలు పలికిన నియోజవర్గ నేతలు

విశాలాంధ్ర-బత్తలపల్లి: క్షేత్రస్థాయిలో రైతులను ఎదుర్కొంటున్న సమస్యలను నారా లోకేష్ ను రైతు సంఘం నాయకులు కలసి ఆయన దృష్టికి తీసుకెళ్లారు. 59వ రోజు యువగళం పాదయాత్ర శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి మండలంలో సాగుతుండగా రైతు సంఘం నాయకులు చల్లా శ్రీనివాసులు, గంటాపురం జగ్గు, ముదిగుబ్బ రమేష్ బాబు తదితరులు క్షేత్ర స్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. టిడిపి ప్రభుత్వంలో 90% రాయితీతో డ్రిప్పు పరికరాలు అందించే వారని ప్రస్తుతం వైకాపా ప్రభుత్వం వచ్చిన తరువాత వాడికి దిక్కు లేదన్నారు. వీటి వల్ల రైతులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని తెదేపా అధికారం లేక వస్తానే వెంటనే 90 శాతం రాయితీతో అందించాలని కోరారు. అలాగే రైతులకు ఎరువులు, విత్తనాలు ఇతర వ్యవసాయ సామాగ్రి అంధకా నేడు రూ. లక్షలు ఖర్చు చేసి రైతు కొనాల్సి వచ్చిందన్నారు. వీటికి నారా లోకేష్ స్పందించినట్లు నాయకులు తెలిపారు. మండలం పరిధిలోని ముష్టూరు సమీపంలో రాత్రి లోకేష్ బృందం బస చేయగా ధర్మవరం నియోజవర్గం తెలుగుదేశం అభిమానులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని నియోజవర్గ సరిహద్దు వరకు వెళ్లి అక్కడ ఆయనకు వీడ్కోలు పలికారు. అనంతరం రాప్తాడు నియోజకవర్గం లోకి ప్రవేశించడంతో పరిటాల సునీత అక్కడ తెదేపా నాయకులు కలిసి ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. సోమవారం ఉదయం విడిది కేంద్రం వద్ద లోకేష్ తో సెల్ఫీ తీయించుకోవడానికి తెదేపా నాయకులు కార్యకర్తలు బారులు తీరారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ బాధ్యుడు పరిటాల శ్రీరామ్, తెదేపా రాష్ట్ర కార్యదర్శి గోనుగుంట్ల విజయకుమార్, మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, నెట్టెం అశోక్, అప్పస్వామి, సుబ్బరాయుడు, చల్లా శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్లు యథావిధిగా కొనసాగించాలి

విశాలాంధ్ర-హిందూపురం టౌన్: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం నందు డిప్యూటీ తాసిల్దారుకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో షెడ్యూల్ కులాల వారికి వర్తింపజేసే రిజర్వేషన్లు మతం మారిన దళిత క్రిస్టియన్లకు కూడా వర్తింపచేయాలని అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. దానిని భారతీయ జనతా పార్టీ వ్యతిరేకిస్తూ షెడ్యూల్ కులాల వారికి వర్తింపజేస్తున్న రిజర్వేషన్లు వారికి మాత్రమే వర్తింపజేయాలని అలాగే మతం మారిన క్రిస్టియన్లను బిసి (సి) కింద మాత్రమే గుర్తించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది. జిల్లా ప్రధాన కార్యదర్శి పార్థసారధి , హిందూపురం అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ కుమార్ , జిల్లా ఉపాధ్యక్షులు వరప్రసాద్ , పట్టణ అధ్యక్షులు శంకర్ , జిల్లా కోశాధికారి నగేష్ , అసెంబ్లీ కో కన్వీనర్ టి కే బాబు , బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రవితేజ రెడ్డి , ఎస్సీ మోర్చా జోనల్ ఇంచార్జ్ తిరుమలేష్ , రాష్ట్ర ట్రేడ్ సెల్ కో కన్వీనర్ దివాకర్ నాయుడు , పట్టణ ప్రధాన కార్యదర్శి సునీల్, శ్రీనివాస్, జిల్లా సోషల్ మీడియా కో ఇంచార్జ్ మోహన్, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు క్రిష్టప్ప, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదయ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరామిరెడ్డి, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు మణికంఠ, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షుడు సురేష్, పట్టణ ఉపాధ్యక్షులు ఫణి, పట్టణ ఉపాధ్యక్షులు గోవిందు, భాస్కర్, మంజు మరియు శక్తి కేంద్ర ఇన్చార్జిలు, బూత్ అధ్యక్షులు , పాల్గొన్నారు.

రొద్దం: సత్యసాయి జిల్లా స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో మతం మారిన క్రిస్టియన్లను షెడ్యూల్ కులాలలో చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ వారిని కృష్ణుడు బీసీ,సి, కింద గుర్తించాలని తాసిల్దార్అనంత చారికి వినతిపత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో కన్వీనర్ నీరుగంటి వేణుగోపాల్ ప్రధాన కార్యదర్శి టి,రవిశంకర్ సింగర్ నాయకులు గంగాధరప్ప మహదేవ్ మోహన్ పవన్ తిప్పేస్వామి రాజు ప్రకాష్ గోపాల్ పార్టీ అనుబంధ సంఘ నాయకులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు

అంగన్వాడి కేంద్రాలు, మధ్యాహ్న భోజనం తనిఖీ

విశాలాంధ్ర హిందూపురం టౌన్: ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ ప్రతాప్ రెడ్డి వివిధ శాఖ అధికారులతో కలిసి హిందూపురం ప్రాంతంలో విస్తృతంగా పర్యటించి కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల, అంగన్వాడి కేంద్రాలను, చౌక ధాన్యపు డిపోలు అకస్మాత్తుంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ కమిషన్ చైర్మన్ విజయ ప్రతాప్ రెడ్డి లేపాక్షి లో గల కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని సందర్శించి స్టోర్ రూమ్, వంటగది ,అన్నం సాంబార్ మజ్జిగ క్షుణ్ణంగా పరిశీలించారు .విద్యార్థినిల యొక్క విద్యా బోధన భోజన వసతి ఇతర కనీస సౌకర్యాలపై పిల్లలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఓరియంటల్ హై స్కూల్ , మలు గూరు ,మోతుకపల్లి, మోద ,పోచనపల్లి ,ముద్దిరెడ్డి పల్లి ,టీచర్స్ కాలనీ తదితర ప్రాంతాలలో అంగన్వాడి కేంద్రాలను, చౌక ధాన్యం డిపోలు ను పరిశీలించారు,. ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా అంగన్వాడి సెంటర్లలో పిల్లలకు మంచి పోషకాహారం అందించి వారి ఆరోగ్యానికి కృషి చేయాలని అంగన్వాడి సిబ్బందికి సూచించారు. వినియోగదారులకు నిర్దేశించిన ప్రకారం అందుబాటులో ఉంటూ సక్రమమైన పద్ధతిలో నిత్యవసర వస్తువులు పంపిణీ చేయాలని డీలర్లకు సూచించారు. ఈ సందర్భంగా ఫుడ్ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ గత ఏడాది నుండి ఏపీలో వివిధ ప్రాంతాలలో ఏపీఫుడ్ కమిషన్ ఆహార భద్రతపై వివిధ ప్రాంతాలలో ప్రత్యేక నిగా వేసి ప్రజలకు అండగా నిలిచిందన్నారు. తాము తనిఖీ చేసే సందర్భాల్లో ఆయా శాఖలకు సంబంధించి ఏమైనా లోటుపాట్లు ఉంటే క్షమించే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. సక్రమమైన పద్ధతిలో నాణ్యమైన ఆహారం అందించి ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించాలన్నదే ఏపీ ఫుడ్ కమిషన్ ఉద్దేశమన్నారు. కస్తూర్బా గాంధీ విద్యాలయాలు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం అంగన్వాడి కేంద్రాల లో భోజనం ,పౌష్టిక ఆహారం, చౌక ధాన్యపు డిపోలు తనిఖీ పాటు ,శాఖాహార మాంసాహార, హొటల్స్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లపై ప్రత్యేకంగా ఉంచి ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తామని, అక్కడ ఏమైనా లోటుపాట్లు ఎదురైతే వాటిపట్ల శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఫుడ్ కు సంబంధించిన సమస్యలు ఏమైనా సరే తమ దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు.

బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం పట్ల హర్షం

విశాలాంధ్ర ధర్మవరం టౌన్: అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ ఆయన ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలకు తనకు ఆహ్వానం రావడం పట్ల వెంకటేశులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 9,10వ తేదీలలో తిరుపతి జిల్లా మహతి ఆడిటోరియం నందు 48 గంటల పాటు నిర్వహించే ప్రపంచ తెలుగు సాహితి బ్రహ్మోత్సవాలు కార్యక్రమంలో పాల్గొనడం శుభదాయకమన్నారు. నా ద్వారా కవితా గానం కళా ప్రదర్శనకు నన్ను ఆహ్వానించడం జరిగిందని ఇది మరుపురాని రోజుగా తాను భావిస్తున్నానని తెలిపారు. చరిత్రలో ఈ కార్యక్రమం పలు వరల్డ్ రికార్డులను కైవసం చేసుకోవడం జరుగుతుందని వారు తెలిపారు.

ఉచితవైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర ధర్మవరం టౌన్: పట్టణములోని కోట మున్సిపల్ పాఠశాలలో ఈనెల 9వ తేదీ ఆదివారం ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు అధ్యక్ష ,కార్యదర్శులు కృష్ణమూర్తి, రామకృష్ణ, కోశాధికారి జయసింహ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఈ శిబిరము రోటరీ క్లబ్, శంకరా కంటి ఆసుపత్రి- బెంగళూరు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారి సహకారంతో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. శిబిరా దాతలుగా కీర్తిశేషులు మామిళ్ల రంగప్ప జ్ఞాపకార్థం వారి కుమారులు మామిళ్ల ప్రసాద్ లు వ్యవహరించరున్నారని వారు తెలిపారు. కంటి శుక్లము ఉన్నవారికి కంటి పరీక్షలు ఆపరేషన్లు పేదవారికి పూర్తిగా ఆరోగ్య సేవా కార్యక్రమం కింద నిర్వహిస్తామని,పిల్లలు పెద్దలు వృద్ధులకు కూడా కంటి పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ శిబిరానికి వచ్చువారు ఆధార్ కార్డ్ లేదా రేషన్ కార్డ్ లేదా ఓటర్ గుర్తింపు కార్డులలో ఏదేని రెండు జిరాక్స్ కాపీలతో పాటు మూడు ఫోటోలు తప్పకుండా తీసుకొని రావాలని వారు తెలిపారు. చిన్న పిల్లలకు వికలాంగులకు తగిన ప్రాధాన్యత ఇవ్వబడునని వారు తెలిపారు. ఆపరేషన్లు అవసరమయ్యే వారికి వైద్యులు సూచించిన వారికి బెంగళూరుకు తీసుకువెళ్లి మెరుగైన వైద్యమును చేయించి మరల ధర్మవరమునకు చేర్చడం జరుగుతుందన్నారు. కావున ఈ అవకాశాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.